చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర-ఒంగోలు : వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పాదచారుల, వాహనచోదకుల, ప్రజల దాహార్తి తీర్చేందుకు సేవక సేవా సమితి ఆధ్వర్యంలో రద్దీగా ఉండే స్థానిక కేశవ స్వామి పేట సెంటర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని మీడియా కెమెరామెన్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఇఫ్తేకర్ భాష అన్నారు. బుధవారం స్థానిక కేశవ స్వామి పేట వద్ద సేవక సేవా సమితి సీతారామపురం వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంసీఏ అధ్యక్షులు ఇఫ్తేకర్ భాష, ఏపీ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేవక సేవా సమితి నిర్వాహకులు సయ్యద్ కరిముల్లా, ఉడతా నరసింహారావు, తిరుపతయ్య,పప్పు శ్రీనివాసరావు,యూత్ రెడీమెడ్ షాప్ కి యజమాని సురేష్, మెడికల్ షాప్ నాగరాజు, షేక్ రసూల్, రమణారెడ్డి, టి.కళ్యాణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

డిజిటల్ ఇండియా జిల్లా కన్వీనర్‌గా కె.వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-గిద్దలూరు : భారతీయ జనతా పార్టీ ఒంగోలు పార్లమెంట్ డిజిటల్ ఇండియా ప్రకాశం జిల్లా కన్వీనర్‌గా కోడూరి వెంకటేశ్వర రావును బీజేపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి నియమించడం జరిగింది. పీవీ శివారెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరరావు 2017లో బీజేపీలో మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో చేరారు. జిల్లా కార్యదర్శిగా, స్వఛ్ భారత్ జిల్లా కో కన్వీనర్‌గా పనిచేశారు. కెవి రావు జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చేందుకు కృషి చేయాలనీ కోరుతూ పార్టీ ఇచ్చిన సందేశాన్ని జనానికి అందించాలని కోరారు. కె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం అదృష్టం గా భావిస్తున్నాను అన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి పురందేశ్వరి, రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు దిశా నిర్దేశంలో పనిచేసి పార్టీకి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తాను అన్నారు.

సీఎం సభకు తరలిన వైసీపీ శ్రేణులు, డ్వాక్రా మహిళలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం ప్రారంభానికి మార్కాపురం వచ్చిన సందర్భంగా బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వైకాపాశ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు దాకా మహిళలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తరలిన వారిలో ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు అకిదాసు ఏడుకొండలు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకటరెడ్డి వైకాపా మండల కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి మాజీ ఎంపీపీ ఉడుముల రామ నారాయణరెడ్డి కొనకనమిట్ల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కనమర్ల పూడి వెంకటసుబ్బారావు వైకాపా నాయకులు కార్యకర్తలు డ్వాక్రా మహిళలు ఆర్టీసీ బస్సులు పాఠశాల వాహనాలు ఆటోలు కార్లు తదితర వాహనాల్లో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

ఏపీజేఏసీ నిరసన

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపీజేఏసీ అమరావతి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో ఉద్యోగుల సమస్యల సాధనకై పిఆర్‌సి అరియర్స్, డిఎ ఆరియర్స్, సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఎ లను విడుదల, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి డిమాండ్స్ తో నల్ల బాడ్జీలతో విధులకు హాజరుతో బుధవారం నిరసన తెలిపారు.కార్యక్రమంలో భాగంగా జిల్లా నాయకత్వం కలెక్టరు వారి కార్యాలయం ముందు విశ్రాంత ఉద్యోగులు, రెవెన్యూ, కో ఆపరేటివ్, ఆర్‌టిసి, సచివాలయ,ఆర్‌డబ్ల్యుఎస్, ప్రభుత్వ డ్రైవర్లు, వీఆర్‌ఎలు, పంచాయతీ రాజ్ ఇంజనీర్స్, టీచర్స్, ఇంకా ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించ వలసినదిగా కోరారు. జీతాలు, పెన్షన్లు 1వ తారీకున ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని, 11వ పిఆర్‌సి అరియర్స్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ. 12వ పిఆర్‌సి కమీషన్ ను నియమించడం చనిపోయిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని నినదించారు. ఎపిజెఎసి అమరావతి ఛైర్మెన్ ఆర్‌విఎస్ కృష్ణ మోహన్, విశ్రాంత ఉద్యోగుల నాయకులు విశ్వరూపాచారి, జయరామిరెడ్డి,ఆర్‌డబ్ల్యుఎస్ నుండి అబ్దుల్లా, జిల్లా రెవెన్యూ సంఘ ట్రెజరర్ డానియల్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వేంకటేశ్వర్లు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు ప్రసన్న కుమార్, రెవెన్యూ కలక్టరేట్ సంఘ అధ్యక్షులు వుతకొలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలపై సీఎంకు వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.వెంకట్రావు, సీహెచ్ ప్రభాకరరెడ్డి వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని మార్కాపురంలో వాసవి కన్యకా పరమేశ్వరి కళాశాల క్యాంపస్ నందు వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ద్వారా ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించినారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ నాయకులు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ జిల్లా నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విపక్షాలపై మండిపడ్డ జగన్

- అక్టోబర్‌లో వెలిగొండను పూర్తి చేస్తాం
- పోలీసుల అవమానంతో వెనుదిరిగిన బాలినేని
- సీఎం ఫోన్‌తో మళ్లీ రాక
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- మళ్లీ వస్తా ఆదరించండి
- పశ్చిమ ప్రాంత అభివృద్ధికి పలు స్కీమ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-మార్కాపురం :

ప్రతిపక్షాలపై విమర్శలు సంధిస్తూ ప్రభుత్వాన్ని ఆదరించాలంటూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈబీసీ రెండవ విడత పథకాన్ని ప్రారంభించేందుకు బుధవారం మార్కాపురం వచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రజా ప్రతినిధులు అధికారులు ఘన స్వాగతం పలికారు. పోలీసుల భద్రతా వలయంలో ముఖ్యమంత్రి పర్యటన సాగింది. వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల బాధితులను రానివ్వకుండా అడుగడుగునా పోలీసులు ఆంక్షలు విధించారు. ఈబీసీ పథకాన్ని ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఎన్నడూ లేని విధంగా పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతిపక్షాల విమర్శలు నమ్మవద్దని కోరారు. ప్రతిపక్షాలన్నీ ఏకమై ఒక వ్యక్తిపై దాడి చేస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. 45 నుంచి 60 సంవత్సరాల లోపు మహిళలకు 15 వేల రూపాయలు బటన్ నొక్కి వారి ఖాతాలు జమ చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక తనపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతమైన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును అక్టోబర్ లోగా పూర్తి చేస్తానని మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మళ్లీ వచ్చి మిమ్ములను కలుస్తామని చెప్పారు.

నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి వరాల జల్లు కురిపించారు. బుధవారం స్థానిక ఎస్వీకేపీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈబీసీ నేస్తం రెండవ విడత కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్కాపురం వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అడిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిదులు మంజూరు చేశారు. దీంతో వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పొదిలి పెద్ద చెరువు సమ్మర్ స్టోరేజీ నిర్మాణానికి 50 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అలాగే డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో అనేక సంవత్సరాల నుంచి మైనార్టీలను ఊరిస్తున్న షాదీఖానా నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలను ప్రకటించారు. అలాగే దళిత వర్గాలు అనేక సంవత్సరాలుగా అంబేద్కర్ సామాజిక భవనం, బీసీ భవన నిర్మాణాలకు ముఖ్యమంత్రి మంజూరు చేశారు. అలాగే మార్కాపురం పట్టణంలో పది వార్డులకు సాగర్ పైప్‌లైన్ పెండింగ్ నిర్మాణ పనులకు కూడా నిధులను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాయవరం గ్రామంలో జరుగుతున్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి సభ సక్సెస్
- ఆనంద డోలికల్లో వైసీపీ నాయకులు

గత 13 సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా మార్కాపురంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జగన్మోహన్‌రెడ్డి సభ విజయవంతం కావడంతో వైసీపీ శ్రేణులు ఆనందంతో ఉన్నారు. ముఖ్యమంత్రి సభకు నియోజకవర్గంలోని పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు, మార్కాపురం రూరల్, పట్టణం నుంచి వేల సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఎండను సైతం లెక్క చేయకుండా ముఖ్యమంత్రిని చూసేందుకు ప్రజలు ఓపికతో ఉండటం విశేషం. ముఖ్యమంత్రి జగన్ దాదాపు 45 నిమిషాల పాటు ప్రసంగాన్ని చేశారు. అయినప్పటికీ ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎంతో ఓపికతో అక్కడే కూర్చోవడం విశేషం. ఊహించిన దానికన్న ప్రజలు అధిక సంఖ్యలో రావడం దానికితోడు సభ విజయవంతం కావడంతో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అనుచరుల్లో ఆనందం వెల్లివిరిసింది. సభ సందర్భంగా వచ్చిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎక్కడికక్కడ ఏర్పాట్లను పార్టీ నాయకులు చేశారు. ముఖ్యమంత్రి సభ పూర్తిస్థాయిలో విజయవంతం కావడంతో వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేయగా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం :-

మార్కాపురం ముఖ్యమంత్రి హెూదాలో బుధవారం తొలిసారిగా మార్కాపురం వచ్చిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి స్థానిక జడ్పి బాయిస్ హైస్కూల్ లో ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి జగన్ హెలికాప్టర్‌లో అమరావతి నుండి 10:30 గంటలకు ఇక్కడకు చేరుకున్నారు. ముఖ్యమంత్రితో హెలికాప్టర్‌లో రాష్ట్ర మంత్రులు మెరుగ నాగార్జున, చెల్లుబోయిన వేణుగోపాల రావు వచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆది మూలపు సురేష్, ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి, కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఎస్పీ మల్లికా గార్గ్, మాజీమంత్రి శిద్దా రాఘవరావు, జిల్లా పరిషత్తు చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు, ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కరణం బలరాం, సుధాకర్, మద్దిశెట్టి వేణుగోపాల్, బుర్రా మధు సుధన్, జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకె వెంకట రెడ్డి, వైసీపీ రాష్ట్ర సెక్రెటరీ లు డాక్టర్ యమ్.షంషీర్ అలీభేగ్, వెన్నా హనుమా రెడ్డి, వైసీపీ రాష్ట్ర బిసి సెల్ సెక్రటరీ పీఎల్పీ యాదవ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి క్రిష్ణ, ఎం ఎస్ ఎం ఇ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, వైసీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు కదిరి బాబూరావు, డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి, రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మురారి తేజోరమ్మ వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు కరణం వెంకటేష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎస్ కె.ఇస్మాయిల్, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, వైసీపీ నాయకులు పత్తి వెంగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శులు పత్తి రవిచంద్ర,బొగ్గరపు శేషయ్య తదితరులు ఉన్నారు.

హెలిప్యాడ్ వద్ద బాలినేనిని అడ్డుకున్న పోలీసులు
- మనస్తాపానికి గురైన బాలినేని
- బుజ్జగించిన సీఎం

మార్కాపుర సీఎం సభకు హాజరు అయ్యేందుకు బుధవారం మార్కాపురం వచ్చిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హెలిప్యాడ్ వద్ద చేదు అనుభవం ఎదురైంది. వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవానికి సీఎం జగన్ మార్కాపురంకు వచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు స్వాగతం పలికేందుకు హెలిపాడ్ వద్దకు వెళుతుండగా బాలినేని శ్రీనివాసరెడ్డి వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. హెలిప్యాడ్ వద్దకు నడిచివెళ్లాలని సూచించారు. దీంతో పోలీసులపై బాలినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా తనకు ఇలాంటి సంఘటన ఎదురుకావడంతో జీర్ణించుకోలేని బాలినేని అవమాన భారంతో అక్కడ నుండి వెనుదిరిగి ఒంగోలు బయలుదేరారు. దింతో మంత్రి ఆదిమూలపు సురేష్ ఆయనకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినప్పటికి వినుకోలేదు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేరుగా బాలినేనికి ఫోన్ చేసి సర్దిచెప్పడంతో తిరిగి ఆయన సభ ప్రాంగణానికి చేరుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. పేద మహిళలంతా మెరుగైన జీవనోపాధి పొందాలని ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంతో సుస్థిర జీవనోపాధి పొందాలన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలతో లబ్ధి పొందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో 4.39 లక్షల మంది మహిళలకు ఈబిసి నేస్తం కింద రూ.659 కోట్లు పంపిణీ చేయడం సంతోషదాయకం అన్నారు. అలాగే జిల్లాలో 39,409 మంది మహిళలకు 59.1 లక్షలు నగదు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమా అవుతుందన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రకాశం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం రెండో విడత నగదు పంపిణి కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లాలో ప్రారంభించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున, పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు, తలశిల రఘురాం, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు అన్న రాంబాబు, దర్శి శాసనసభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్, కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్, సంతనూతలపాడు శాసనసభ్యులు టి జె ఆర్ సుధాకర్ బాబు, చీరాల శాసనసభ్యులు కరణం బలరాంకృష్ణమూర్తి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కదిరి బాబురావు, బాచిన చెంచు గరటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మద్యపానం నియంత్రించాలని టీడీపీ ధర్నా

విశాలాంధ్ర-ఒంగోలు : అబద్దాల జగన్ పాలనకు చరమగీతం పాడాలని టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. రాష్ట్ర టీడీపీ ఆదేశాలమేరకు, దామచర్ల జనార్ధన్ సూచనమేరకు బుధవారం స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ దగ్గర గల మద్యం షాపు దగ్గర కల్తీ మద్యంపై, మద్యపాన నియంత్రణపై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మహిళా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ మేరకు వీలైనంత త్వరగా మద్యపాన నిషేధం విధించాలని కోరుతున్నాం లేదా కనీసం మార్కెట్లో లభించే మద్యంలో కల్తీ లేకుండా బ్లాక్ మార్కెట్లో మద్యం విక్రయించకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మద్యం సేవించడం మరియు దుర్వినియోగ పరిణామాలు ప్రధాన ఆరోగ్య సమస్యలతో పాటు మన కుటుంబాల సంబంధాలను దెబ్బతీస్తుంది. కల్తీ మద్యం కారణంగా చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు రాష్ట్ర వ్యాప్తంగా వార్తలు వస్తున్నాయన్నారు. వైకాపా ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నేరాల నియంత్రణకు బదులుగా ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసు కుంటోంది ఈ సందర్భంగా మహిళా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు రావుల పద్మజ, కొఠారి నాగేశ్వరావు,కామరాజుగడ్డ కుసుమ కుమారి, పెద్దిశెట్టి వరలక్ష్మి,టి. అనంతమ్మ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, మండవ లావణ్య, గంగవరపు పద్మ,కేసన శేషమ్మ,చుండి శ్యాము,బీరం అరుణారెడ్డి, బోను దుర్గ,మల్లీశ్వరి,బండారు మదన్, దాయినేని ధర్మ, ఆవుల శ్రీను, పసుమర్తి హఫయ్యరాజు ఉన్నారు.

జిల్లా ఏర్పాటుకు చిత్తశుద్ధిలేని ప్రభుత్వం

- వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంపై వట్టి మాటలే
- రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు

విశాలాంధ్ర-మార్కాపురం : ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకనుగుణంగా మార్కాపురం జిల్లా ఉద్యమం తీవ్ర రూపం దాల్చినప్పటికీ ఇక్కడ ప్రజల ఘోష వినపడకుండా కనపడకుండా ఉన్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ షేక్ సైదా, వైస్ చైర్మన్ ఇమ్మడి కాశీనాథ్'లు స్థానిక ప్రెస్'క్లబ్'లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు విషయంలో ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని వారు అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కారణమైన జిల్లా ఏర్పాటు విషయంలోనూ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం విషయంలోనూ కల్లబొల్లి మాటలు తప్ప చేతల ప్రభుత్వముగా కనబడలేదని వారు అన్నారు. ప్రాజెక్టుకు అవసరమయ్యే నిధులను ఇవ్వకుండా ఏవిధంగా పూర్తి చేస్తారో ఆ విషయం కూడా ముఖ్యమంత్రి సభా ముఖంగా తెలియజేస్తే బాగుండేదని విమర్శించారు. జిల్లా ఉద్యమం సజీవంగానే ఉన్నదని మార్కాపురం జిల్లా సాధించేవరకు ఉద్యమం ఆగబోదని వారన్నారు. మార్కాపురం జిల్లా సాధన సమితి నాయకులు వి.సుదర్శన్, డీకేఎం రఫీ, షేక్ ఖాసిం, వై.పాలెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పాకనాటి గౌతమ్ రాజు, పి.రూబేన్, జె.రాజు ఉన్నారు.

జిల్లా సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లా సంయుక్త కలెక్టర్‌గా శ్రీనివాసరావు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు మరియు కలెక్టరేట్ సిబ్బంది, రెవెన్యూ అసోసియేషన్ వారు సంయుక్త కలెక్టర్ వారికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసినారు. పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత రి-సర్వే మరియు స్టోన్ ప్లాంటేషన్ పై జిల్లా సర్వేర్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి, వారి సిబ్బందితో సమీక్ష జరిపారు. తదుపరి కలెక్టరేట్ విభాగ పర్యవేక్షకులతో సమీక్ష జరిపారు.

సీఐగా పాపారావు బాధ్యతలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నూతన సీఐగా పాపారావు బాధ్యతలు చేపట్టారు. ఈ మధ్య కాలంలో రేంజ్ కార్యాలయం నుండి పలువురు సిఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో త్రిపురాంతకం విధులు నిర్వహిస్తున్న సీఐ మీసాల రాంబాబును రేంజ్ కార్యాలయంకు అక్కడ విధులు నిర్వహిస్తున్న పాపారావును త్రిపురాంతకం సర్కిల్ కార్యాలయంకు బదిలీ చేశారు. బుదవారం ఉదయం పదవి బాధ్యతలు చేపట్టిన పాపారావు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్య క్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

మోదీని గద్దె దించండి..దేశాన్ని కాపాడండి

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న పీవీఆర్ చౌదరి తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు :

కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14 నుండి 30 వరకు సిపిఐ సిపిఎం చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి స్థానిక మల్లయ్య లింగం భవనంలో బుధవారం కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దేశంలోని 55% సంపద కేవలం 10 శాతంగా ఉన్న కార్పొరేట్ శక్తుల వద్ద పోగు మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు కాగుచౌకగా అమ్మి ఈపాటికి నౌకాశ్రమాలను, విమానాశ్రమాలతో పాటుగా సముద్ర తీరాన్నంతా అదానికి దోచి పెట్టారన్నారు. జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టు ను పూర్తిస్థాయిలో నిర్మించేందుకు రెండు వేల కోట్లు నిధులు విడుదల చేయాలని డిమాండ్ ప్రకాశం జిల్లాలో పిడుగు పడిన జిల్లాల జాబితాలో చేర్చి అభివృద్ధికి నిధులు కేటాయించాలని కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు చేపట్టిన నింజ్, దొనకొండ ప్రాంతంలో పారిశ్రామిక వాడ, జిల్లాలో విమానాశ్రయం, జిల్లాలో పేపర్ మిల్లు ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సిపిఎం నాయకులు దామా శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు, కడప ఉక్కు ఫ్యాక్టరీ కి, రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ముడి సరుకు గనులు కేటాయించడం చేతకాని కేంద్ర ప్రభుత్వానికి ఫ్యాక్టరీని అమ్మే హక్కు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిర్వహిస్తున్న ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఈనెల 14వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని ఈ కార్య క్రమంలో సిపిఐ నాయకులు ఎస్ డి సర్దార్, కొత్తకోట వెంకటేశ్వర్లు, కల్లూరి లక్ష్మ య్య, పాటిబండ్ల సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ఇందిరా కాలనీలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. వైసిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అవగాహన పరుస్తూ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి పిచ్చిరెడ్డి, షరీఫ్, నెంబర్ శీను, జానీ, పెద్దారసూల్, ఈర్ల శ్రీను పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ సమావేశం

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని మమ అనిపించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు డుమ్మా కొట్టారు. ఈవోఆర్‌డి ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు అధ్యక్షతన సర్వసభ సమావేశం ప్రారంభం అయినప్పటికీ ప్రజాప్రతినిధులు రాక కోసం ఎదురుచూపులు తప్పలేదు.

JAGATH GURU COLLEGE OF EDUCATION
(Recognised by N.C.T.E New Delhi, Affiliated to A.N.U, Guntur, A.P)
Sanikavaram (Vi), Peddaraveedu (Mdl) Prakasam (Dt) - 523331
Email: jagathguru666@gmail.com

Admission Notification for B.Ed. "A" & "B" Category Seats Applications are Invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A/ left Over seats (Spot Admissions) for the Academic Year 2022-2023

Category A Seats 38 & EWS-05
Category B Seats 12

Total Vacancies 55

Apply along with relevant certificates copies should submit in the college Office on any Working day by Online in College Website/Post/mail on or before 13-04-2023 for Selection of Candidates.
Note: Preference will be given to the A.P State Candidates and left Over Seats Will be allotted to the Other State Candidates.

CELL NO: 9666291893, 9441666621 | Secretary & Correspondent

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఎంసీపీ జిల్లా అధ్యక్షులు ఇఫ్తేకర్ బాషా

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పాదచారుల, వాహనచోదకుల, ప్రజల దాహార్తి తీర్చేందుకు సేవక సేవా సమితి ఆధ్వర్యంలో రద్దీగా ఉండే స్థానిక కేశవ స్వామి పేట సెంటర్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని మీడియా కెమెరామెన్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఇఫ్తేకర్ భాష అన్నారు. బుధవారం నాడు స్థానిక కేశవ స్వామి పేట వద్ద సేవక సేవా సమితి సీతారామపురం వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంసీపీ అధ్యక్షులు ఇఫ్తేకర్ భాష, ఏపీ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రిలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ సేవక సేవా సమితి చలివేంద్రం ఏర్పాటు చేసి పేద ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావడం ప్రశంసనీయమని, సేవక సేవా సమితి చేపట్టే సేవా కార్యక్రమాలలో తమ వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవక సేవా సమితి నిర్వాహకులు సయ్యద్ కరిముల్లా, ఉడతా నరసింహారావు, తిరుపతయ్య, పప్పు శ్రీనివాసరావు, యూత్ రెడీమెడ్ షాప్‌కి యజమాని సురేష్, మెడికల్ షాప్ నాగరాజు, షేక్ రసూల్, రమణారెడ్డి, టి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో చంద్రబాబు మూడు రోజుల పర్యటన

- చంద్రబాబు నాయుడి పర్యటన రూట్ మ్యాప్ పరిశీలన
- గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెంలలో చంద్రబాబు సభలు
- ముత్తముల, కందుల, గూడూరి ఏరీక్షన్ బాబులతో కలసి పరిశీలించిన నూకసాని

నాయకులతో మాట్లాడుతున్న డాక్టర్ నూకసాని

విశాలాంధ్ర-ఒంగోలు : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి జిల్లాలో మూడు రోజుల పర్యటనను జయప్రదం చేయాలని టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా పర్యటనకు సంబంధించి రూట్ మ్యాప్ ను తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి రవి యాదవ్, రాబిన్ శర్మ టీం నుంచి రవీంద్ర లతో కలసి ఆయా నియోజకవర్గ ఇంచార్జి లు, ముఖ్య నేతలతో కలిసి పరిశీలించారు. ఈనెల 19 20 21 తేదీల్లో జిల్లాలోని గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు పర్యటన ఉంటుందని నూకసాని బాలాజీ తెలిపారు.

గిద్దలూరు పర్యటన

19 వ తేదీ న గిద్దలూరు నియోజకవర్గం లో చంద్రబాబు నాయుడు పర్యటన మొదలవుతుంది. మాజీ ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డితో కలసి ఆ నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడి పర్యటన రూట్ మ్యాప్ పై ఒక అవగాహనకు వచ్చినట్లు నూకసాని బాలాజీ గారు తెలిపారు. ముత్తముల అశోక్ రెడ్డి గారితో మరోసారి చర్చించి సభ జరిగే ప్రదేశాలను నిర్ణయిస్తామని నూకసాని బాలాజీ తెలిపారు.

మార్కాపురం పర్యటన

20 వ తేదీన మార్కాపురం లో చంద్రబాబు నాయుడి గారి రోడ్ షో, సభలు జరిగే ప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి తో కలసి నూకసాని బాలాజీ పరిశీలించారు. కందుల నారాయణ రెడ్డి పాదయాత్రలో ఉన్న కారణంగా తదుపరి ఆయన తో చర్చించి వేదికలను నిర్ణయిస్తామని నూకసాని బాలాజీ తెలిపారు.

ఎర్రగొండపాలెం పర్యటన

21 వ తేదీన చంద్రబాబు నాయుడి వై.పాలెం పర్యటన కు సంబంధించి రోడ్ షో, సభలు జరిగే ప్రదేశాలను నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఏరీక్షన్ బాబు గారితో కలసి నూకసాని బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ విలేకరులతో మాట్లాడుతూ మూడు బహిరంగ సభలు రాష్ట్రానికి ఆదర్శం కావాలని, ప్రకాశం జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభలను జయప్రదం చేయాలి కోరారు. ప్రతి ఒక్కటీడీపీ కార్యకర్త కదలి రావాలని నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఎంపికలో ఉద్యోగులకు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-కనిగిరి : మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ సిబ్బంది సంక్షేమ పథకాలను లబ్దిదారులను ఎంపిక చేయటంలో అవగాహన లోపంతో పాటు సమస్యా పరిష్కారం విషయంలో తగినంత శ్రద్ధ వహించక పోవుటచే అర్హత కల్గియుండి అనర్హులుగా ఉండిపోవాల్సి వస్తుందని కమిషనర్ నారాయణరావు అన్నారు. బుధవారం రెండో వార్డులో లబ్దిదారుల వద్దకు వెళ్లి సమస్యా పరిష్కారం కొరకు తగు సూచనలు అందించారు. వార్డు ప్రజలకు త్రాగునీటి సరఫరా నిమిత్తం గార్లపేట రోడ్డులోని పైప్ లైన్ ఏర్పాటు, శివనగర్ కాలనీ సమీపంలో బోరు మరమ్మత్తు మరియు ఒక వీధికి కనక్షన్ కలుపు విషయమై రెండు రోజులలో తగు చర్యలు తీసుకోనవలసినదిగా ఎఇని ఆదేశించారు. పొదిలి రోడ్డు, ఎఎంసి రోడ్ల ప్రక్కన నిర్మాణ వ్యర్ధ పదార్ధములను తొలగించేలా చొరవ చూపారు. గార్లపేట రోడ్డు నందలి జి.టి.ఎస్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించి వారం రోజులలో పూర్తి పూర్తి చేయాలన్నారు. డంపింగ్ యార్డు నందు ఎం.ఆర్.ఆర్ షెడ్డు నిర్మాణం, ప్రహరీగోడ నిర్మాణం, ఎఫ్ఎస్టిపి నిర్మాణ పనులను పరిశీలించారు. అనుమతి లేని నిర్మాణములను గుర్తించి తగు నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిపిఓ వివేకానందను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఇ ఏతః కోటేశ్వరరావు, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, వార్డు సచివాలయ ఎమినిటి, ప్లానింగ్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ చైర్మన్, ఆప్కో చైర్మన్‌లను సన్మానించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ జయ ప్రకాష్ సాయికు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ బుధవారం డాక్టర్ జయ ప్రకాష్ సాయి, రాష్ట్ర ఆప్కో కార్పొరేషన్ చైర్మన్ చల్లపల్లి మోహన్‌రావులకు విజయవాడలోని తన స్వగృహంలో అల్పాహార విందు ఏర్పాటు చేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ జయ ప్రకాష్ సాయిని కొన్ని పంచాయతీలకు అవసరమైన ట్రాక్టర్లు, రిక్షాలు, కాంట్రాక్ట్ బేసిక్ ద్వారా సిబ్బందికి ఉద్యోగాలు మంజూరు చేయాలని దారపనేని కోరారు. పరిశీలించి మంజూరు చేస్తానని డాక్టర్ జయప్రకాశ్ సాయి చెప్పినట్లు చంద్రశేఖర్ తెలిపారు.

14 నుంచి 30 వరకు ప్రచార భేరి విజయవంతం చేయండి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాసులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజేపిని సాగనంపుతాం, దేశాన్ని కాపాడుకోవడానికి ఈ నెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించే ప్రచార బేరి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ప్రచార బేరి గోడ పత్రికలను ఆవిష్కరించారు. శ్రీని వాసులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయ వలసిన సమయం అయిందన్నారు. అదాని అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచుపెడుతున్నా రన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణచి వేస్తున్నారు. మోడీ ప్రభుత్వం మనందరి ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని, మనం కట్టిన పన్నులతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని, ఓడరేవుల్ని, ఆఖరికి మనందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు ధారాధత్వం చేస్తుందన్నారు. గ్యాస్ బండ గుదిబండగా మారిందన్నారు. కరెంటు బిల్లులు ముట్టుకుంటేనే షాక్ కొడుతున్నా యన్నారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు మన బతుకుల్లో మంటలు రాజేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి. గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, సాంబశివరావు పాల్గొన్నారు.

రోళ్లపెంట గిరిజన గూడెంలో పాకనాటి గౌతమ్ రాజు పర్యటన

విశాలాంధ్ర-పెద్దరోర్నాల : రోళ్లపెంట గిరిజన గూడెంలో యర్రగొండపాలెం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్ బుధవారం గూడెంలో నివాసం ఉంటున్న గిరిజనలు మౌలిక స్థితిగతులు మరియు ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీయగా, కేవలం మా ఓట్ల కోసమే ఐదేళ్లకోసారి మా గూడెంలో నాయకులు వచ్చి వెళ్తుంటారని మమ్మల్ని పట్టించుకునే వారే కరువయ్యారని గౌతమ్ ముందు వాపోయారు. గిరిజన పడుతున్న కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్న గౌతమ్, రాబోయే జనసేన పార్టీ ప్రభుత్వంలో రోళ్లపెంట గిరిజన గూడెంలో పక్క ఇల్లు నిర్మిస్తామని, గూడెంలో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని గిరిజన మహిళలకు హామీ ఇచ్చారు. అనంతరం అక్కడ నివాసం ఉంటున్న రెండు కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కేతి వెంకట మోహన్ మురళి, జన సైనికులు గుర్రాల ప్రసాద్, చల్ల మధుసూదన్‌రెడ్డి, చంద్ర, బాల కుమార్, విష్ణు, అంజి నాయుడు, అజయ్ పాల్గొన్నారు.

వేసవి తాపం తీర్చేందుకు ఉచిత చలివేంద్రం

విశాలాంధ్ర - సింగరాయకొండ : వేసవి తీవ్రత దృష్ట్యా కూడలి గ్రామం సింగరాయకొండ గ్రామ పంచాయితీలో హెచ్ఎస్‌సి స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి చలివెంద్రాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని సింగరాయకొండ గ్రామ సర్పంచ్ తాటి పర్తి వనజ పిలుపు ఇచ్చారు. ముందుగా ఆమె సింగరాయకొండ పోలీస్ స్టేషన్ ఎదురుగా హెచ్ ఎస్ సి స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి చలువెంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరాయకొండ తో పాటు ఇతర ప్రాంతాల నుండి రాక పోకలు సాగించే వాటికి వేసవి కాలం లో తాగునీటిని అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ప్రజలు వీరి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డేర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి,మాజీ సర్పంచ్ రాయి పెర్రాజు, వైసీపీ నాయకులు టౌన్ కన్వీనర్ షేక్.పటేల్,షేక్.సలీం బాషా,నౌషాద్ బాషా, మస్తాన్, అల్లభక్షు, సుబ్బారావు,కునపురెడ్డి శివశంకర్ నాయుడు,అల్లావుద్దీన్, ఫాయాస్,వెంకట్రావు,గుప్తా, చోప్పర వెంకన్న, వార్డు సభ్యులు ముజీబ్,సవలం కోటేశ్వరరావు,జాన్ కిషోర్,జాన్ సన్,సతీష్ నాయకులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న'

విశాలాంధ్ర-పామూరు : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబులు అన్నారు. మంగళవారం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో జగనన్న నువ్వే మా నమ్మకం, జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఇంట సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలిచి 2024 ఎన్నికల్లో వైసిపి పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఇంటింటా సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ జేస్తూ, గత తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను వివరిస్తూ జగనన్న బొమ్మను గోడలపై అంటించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కో ఆప్షన్ షేక్ కాజా నాయబ్ రసూల్, గట్లా విజయ్ భాస్కర్‌రెడ్డి. జొన్నలగడ్డ గోవిందయ్య పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని దర్శి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు నిర్మల కుమారి అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద బుధవారం భూసార పరీక్షల నిర్వహణపై అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు నిర్మల కుమారి మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించడం వల్ల సమస్యాత్మక భూములైన ఆమ్ల, క్షార లక్షణాలు గల భూములను గుర్తించి తగిన యాజమాన్య పద్ధతులు పాటించి దానికి తగిన పంటలు పండే విధంగా చేయవచ్చని ఆమె తెలిపారు. మట్టి నమూనాలను సేకరించడం, వాటికి పరీక్షలు నిర్వహించడం, నమూనాల ఆధారంగా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించడం జరుగుతుందని దీనివల్ల రైతులకు పంట భూములపై అవగాహన కలిగి ఉండే అవకాశం ఏర్పడుతుందని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారులు నాగరాజు, రాజ సుందరి, మండల ప్రకృతి సాగు ఇన్చార్జ్ నరసింహులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం గ్రామ సచివాలయ వ్యవస్థ

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-కొమరోలు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. బుధవారం కొమరోలు మండలంలోని అల్లి నగరం గ్రామంలో నూతనముగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రారంభించారు. ముందుగా గ్రామంలో వెలసిన మందలపాయ తిరుమలనాథస్వామి ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరోలు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎమ్మెల్యే అన్నాను భారీ గజమాలతో సత్కరించి ఎమ్మెల్యే అన్నాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేయడంతో పాటు అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇస్తూ ముఖ్య మంత్రి జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన అనేక రకాల సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ లబ్ది పొందారన్నారు.కుల మతాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికీ వైసీపీ పాలనలో ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందన్నారు.జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నేతలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన ఒంటేరు శ్రీనుకు హత్య కేసులో యావజ్జీవ శిక్ష విధించినట్లు ఎస్సై ఎల్ సంపత్ కుమార్ బుధవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉమామహేశ్వరం గ్రామానికి చెందిన యద్దనపూడి రామ కోటయ్యను తన తల్లితో అక్రమ సంబంధం నెరుపుతున్నా డని అగ్రహించిన ఒంటేరు శ్రీను 2015వ సంవత్సరంలో కాపు కాసి గొడ్డలితో నరికి చంపాడు. ఈ కేసులో విచారణ అనంతరం ఇరువాదనలు విన్న అదనపు జిల్లా జడ్జి టి రాజా వెంకటాద్రి, నిందితుడైన ముద్దాయికి యావజ్జీవ శిక్ష మరియు 2000 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. 2 వేల రూపాయలు చెల్లించని యెడల ఒక నెలరోజుల పాటు జైలు శిక్ష జరుగుతుందని తెలిపారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొండపాటి గాంధీరెడ్డి వాదించారు.

రోడ్డుకు ఇబ్బందిలేకుండా చూడండి

విశాలాంధ్ర - శింగరాయకొండ : సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ లో నర్రావాని పాలెం నుండి సింగరాయకొండ వెళ్ళుటకు ఉపాధి హామీ పథకము , గ్రామ పంచాయతీ గ్రాంటుతో తారు ప్రభుత్వం వారు రోడ్డు వేయించారు. గ్రామ ప్రజల రాక పోకలకు స్కూల్ పిల్లలు బస్సులు ఈ రోడ్డు మార్గమున ఒక్కటే కలదు. గ్రామము ప్రక్కన జగనన్న కాలనీ కి కూడా ఈ రోడ్డు మార్గమున వెళ్ళవలసి ఉంటుంది. ఇప్పుడు రైల్వే వారు 3వ లైన్ ఏర్పాటు ఈరోడ్డుకు ఆటంకంగా మారుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ జరగకుండా రైల్వే అధికారులతో చేర్చించి రహదారికి ఎటువంటి ఆటంకం లేకుండా చేయవలసిందిగా నర్రావాని పాలెం గ్రామ ప్రజల అందరూ కలిసి వినతి పత్రం ఇవటం జరిగినది. వెంటనే స్పందించిన ఎమ్మార్వో శనివారం ఉదయం నర్రా పాలెం గ్రామం కి వచ్చి ఆ ప్రాంతాన్ని పరిశీలన చేసి గ్రామ ప్రజలకు అండగా ఉంటానన్నారు.

ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన ఏపీ వీపీ జిల్లా కోఆర్డినేటర్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలను ఏపీవీపి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎస్ మూర్తి బుధవారం సందర్శించి హాస్పటల్‌ని పరిశీలించారు. హాస్పటల్లో రోగులకి అందుతున్న సేవల గురించి, మందుల గురించి, గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు అందే సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, వాటికి సంబంధించిన ఆక్సిజన్ ప్లాంట్ల గురించి, మందుల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. వార్డులను పరిశీలిం చారు. ఆయన వెంట ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసరావు, గైనకాలజిస్టు డాక్టర్ లక్ష్మీ కళ్యాణి, డాక్టర్ వసంత కుమారి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రసూల్, దంత వైద్యురాలు డాక్టర్ కళా సంధ్య, హెడ్ నర్స్ వెలిజబెత్, రాజశేఖర్ ఆరోగ్య మిత్రులు దర్శనం రాంబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల

విశాలాంధ్ర-దొనకొండ: పడమట వెంకటాపురం గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ గ్రామస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ దంపతులు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. చుట్టు పక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొనగా గ్రామస్తులు అన్నదానం చేశారు. రాత్రికి ఎలక్ట్రికల్ ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ స్తులు తెలిపారు.

ఎస్సీ పాలెంలో నీటి వసతి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బుక్కాపురం ఎస్సీ కాలనీలో నీటి వసతి కల్పించేందుకు టిడిపి ఆధ్వర్యంలో బుధవారం బోరు ఏర్పాటు చేయడం జరిగింది. బుక్కాపురంలో గత ఫిబ్రవరిలో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం జరిగింది. ఎస్సీ కాలనీలో నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కాకు గంగయ్య మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దృష్టికి తెచ్చారు. మండల టిడిపి నాయకులు కనిగిరి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి తెలియ పరిచి వీటి వసతి కల్పనకు కృషి చేశారు. నీటి వసతి కల్పనకు బోరు ఏర్పాటు చేయించిన మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కే. శే బొల్లా మాల్యాద్రి చౌదరి, మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లుకు బుక్కాపురం గ్రామ టిడిపి అధ్యక్షులు కాకు గంగయ్య, మోరబోయిన రాజేంద్ర, యమ్.వెంకట కొండయ్య, మల్లికార్జున, సరబు కృష్ణ, యమ్. నరసింహులు, యస్.సి పాలెం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

వడదెబ్బతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వేసవిలో రోజురోజుకు ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బలు తగిలే ప్రమాదం ఉందని వైద్యాధికారి బి.మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నూజిల్లపల్లిలోని డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ నందు బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని అన్నారు.

ఒంగోలు పట్టణ వాసులకు 'రిలయన్స్ ట్రెండ్స్'

విశాలాంధ్ర - ఒంగోలు : భారత దేశంలో వేగముగా వృద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్ యాక్సరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ ఒంగోలు సుజాత నగర్ కర్నూల్ రోడ్ ఒంగోలు జిల్లాలోని ప్రాంతంలో తమ మూడోవ నూతన స్టోర్‌ని ప్రారంభించింది. 10524 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. అలాగే ఈ స్టోర్ ఒంగోలు ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో, తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్ ఫ్యాషన్ యాక్సరీస్ అందుబాటులో ఉన్నా యన్నారు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3999 షాపింగ్ చేస్తే రూ.249కి బహుమతి, రూ.3999 కొనుగోలుపై వినియోగదారులు రూ.2000 విలువగల కూప న్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారని చెప్పారు

ప్రధాన పైపులైన్ లీకు తాగునీటికి ఇక్కట్లు

విశాలాంధ్ర-మర్రిపూడి : గ్రామాల్లోని ప్రజలకు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో వేసిన పైపులైన్లు తరచు మరమ్మతులు కావడంతో మండల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట లీక్ కావడంతో, గ్రామ శివారు ప్రజలకు పూర్తిగా నీరు అందడం లేదని అంటున్నారు. మర్రిపూడి నుండి కుళ్ళ సముద్రం గ్రామానికి నీరు అందించే పైపులైను లీక్ అవుతుండడం వల్ల పలు గ్రామాలకు నీరు అందడం లేదు. అసలే వేసవికాలం దాహార్తికి నీరు లేకపోతే ఎలా అని మర్రిపూడి మండల ప్రజలు వాపోతున్నారు. 10 సంవత్సరాల పూర్వం మర్రిపూడి సిపిడబ్ల్యూ తాగునీటి పైపులు వేశారు. అప్పటినుండి రామతీర్థ నీటితో నింపుతున్నారు. అక్కడినుండి కనిగిరి నియోజకవర్గంలో మూడు మండలాలకు నీరు అందిస్తున్నారు. ఈ క్రమంలో టంగుటూరి పొదిలి ప్రధాన రహదారిలో పైపులైన్లు దెబ్బతిని లీక్ ఏర్పడడం వల్ల లీకు ఏర్పడుతున్నది. ఈ దశలో బొడ్డు రాయి కూడలి వద్ద లీకు కారణంగా కొన్ని రోజులుగా నీరు వృధాగా పోతున్నాయి. చింతగుండ్ల, సముద్రం రేగల, ఎల్లంపల్లి శివరాయిపేట తదితర గ్రామాలకు నీరు అందడం లేదు. వృధా నీరు రోడ్లపై ప్రవహించడం వల్ల ద్విచక్ర వాహనాలు జారిపడుతున్నాయి. ఇకనైనా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి పైపులైన్లు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పెదవుల్లగల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దర్శి మండలం రాజంపల్లికి చెందిన జేష్టది రామలక్ష్మి (20) దుర్మరణం పాలైంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాజంపల్లికి చెందిన జైస్టాది రామలక్ష్మి తన స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనంపై అద్దంకి వెళుతుండగా మార్గమధ్యంలో దర్శి అద్దంకి ప్రధాన రహదారిలో ఉల్లగల్లు వద్ద రోడ్డు పక్కన నిలిచి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అదుపుతప్పి ద్విచక్ర వాహనం రోడ్డుపై పడడంతో తలకు బలంగా గాయాలు అయ్యాయి. దీంతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ప్రమాదం జరిగిందని తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృత దేహం వద్దకు చేరుకొని బోరున విలపించారు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వి.వెంకటేశ్వరరావు తెలిపారు.